

# మీనాక్షి నటరాజన్ అందోల్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి దామోదర

ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ అందోల్ పర్యటన లో భాగంగా చేపట్టనున్న పాదయాత్ర లో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున తరలివస్తున్న కార్యకర్తలకు అవసరమైన ఏర్పాట్లను మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం పరిశీలించారు. అందోల్ నియోజక వర్గంలో ఆగష్టు 1, 2 వ తేదీలలో ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆందోలులో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ క్షేత్ర స్థాయి లో ముందస్తు ఏర్పాట్లను కార్యకర్తలతో కలసి పరిశీలించారు. అందోలులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ను పరిశీలించారు. మీనాక్షి నటరాజన్ గారి పర్యటనలో ఆగష్టు 2న అందోల్ పట్టణంలో నిర్వహించే శ్రమదానం కార్యక్రమ ఏర్పాట్లు, కార్యకర్తలతో ముఖాముఖీ సమావేశం ఏర్పాట్ల పై ముఖ్య నాయకులతో చర్చించారు.




గురువారం 31 జూలై 2025 పేజీలు : 10

# మెదక్ జిల్లా ను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఐడీవోసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, పోలీస్, వైద్య, అగ్రికల్చర్, విద్య, సంక్షేమ, డ్రగ్ ఇన్స్పెక్టర్ మెదక్ జిల్లాను గంజాయి సాగు చేస్తున్నట్లు పట్టుబడి కేసులు నమోదు అయితే అటువంటి వారిపై ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వ పథకాలు పూర్తిగా రద్దు అవుతాయన్నా రు.మనోరాబాద్ తూప్రాన్ ఏరియాలో పరిశ్రమల ఉంటాయని వలసవాదులు , యువత కంపెనీలలో పనిచేస్తూ డ్రగ్స్ సేవించడం కలిగి ఉండడం ఉంటాయన్నారు.



# విస్తరణ పడేదెన్నడు?

**50 కిలోమీటర్లు అధ్వానం...: ప్రమాదకరంగా కల్వర్టులు..: ట్రిపుల్ ఆర్ కారణంగానే..**



**నర్సాపూర్**

వడు జిల్లాలను కలిపే సంగారెడ్డి-నర్సాపూర్-తూప్రాన్ రోడ్డును ఐదేళ్ల కిందట కేంద్రం ఎన్‌హెచ్‌గా గుర్తించి 161 ఏఏ నంబరు కేటాయించింది. అయినా రెండు వరుసలకే పరిమితమై విస్తరణకు నోచుకోవడం లేదు. దీంతో ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గుంతలమయమైన రోడ్డుకు తరచూ ప్యాచ్ వర్కులు తప్పితే పూర్తి స్థాయి మరమ్మతులు చేపట్టడం లేదు. గాయం ఎక్కడో మందు అక్కడే అన్నట్లు తయారైంది. రోజురోజుకు వాహనాల సంఖ్య పెరుగుతోంది. ఈ క్రమంలోనే నాలుగు వరుసలుగా విస్తరిస్తేనే ప్రయాణం సాఫీగా సాగే అవకాశం ఉంది. నర్సాపూర్-సంగారెడ్డి మార్గంలో నీటి ట్యాంకు సమీపంలోని బండ్రేవు వంతెనకు ఇరువైపులా సైడ్‌వాల్స్ ధ్వంసమయ్యాయి. ఇక్కడ ప్రమాదం పొంచి ఉంది. మొదట్లో ర.భ శాఖ ఆధ్వర్యంలో కొనసాగింది. కొన్నేళ్ల పాటు నిర్వహణ లేక 50 కిలోమీటర్ల పొడవునా అధ్వానంగా మారింది. దారి పొడవునా అక్కడక్కడ ప్రమాదకర గోతులు ఏర్పడ్డాయి. ఈ మార్గం గుండా సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలకు ప్రయాణం సాగిస్తుంటారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు సైతం ఈ మార్గంలోనే ఎక్కువగా వెళ్తారు. సంగారెడ్డి-నర్సాపూర్-తూప్రాన్ రహదారిపై 20 వరకు పెద్ద, 50 వరకు చిన్న కల్వర్టులున్నాయి. ఇవన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయి. ఏడాది క్రితం తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. అవి వణ్ణాళ్ల ముచ్చటగా మారుతున్నాయి. ఇక్కడ ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు తప్పించబోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. కల్వర్టుల వద్ద పిచ్చిమొక్కలు, పొదలు ఆవరించాయి. పిట్ట గోడలు నేలకొరిగాయి. తిరిగి నిర్మించడంలో ఎన్‌హెచ్ఏఐ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రమాదాలు జరగని రోజంటూ లేదు. భవిష్యత్తులో ప్రాంతీయ రింగ్ రోడ్డు నిర్మాణం జరిగే అవకాశం ఉండటంతో విస్తరించడం లేదు. నిర్వహణ బాధ్యతలు మాత్రం మాకే అప్పగించారు.

# పోగొట్టుకున్న ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేత

**హుస్నాబాద్ డివిజన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు**

**ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్ సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేయాలి**

**తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుంది: ఏసిపి సదానందం**



**హుస్నాబాద్, జూలై 30 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ డివిజన్ పరిధిలో గత కొన్ని రోజుల నుండి పడిపోయిన, దొంగలించబడిన సుమారు 2 లక్షల 20 వేల విలువగల 13 ఫోన్లను సిఈఐఆర్ టెక్నాలజీతో రికవరీ చేసి పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గురువారం హుస్నాబాద్ పట్టణంలోని ఏసిపి కార్యాలయంలో ఏసిపి సదానందం సంబంధిత బాధితులకు అందజేశారు. అనంతరం ఏసిపి సదానందం మాట్లాడుతూ సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగలించకపోయినా వెంటనే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్)లో డాటా నమోదు చేయాలని ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఫోన్ దొరికిన బాధితులు మీ బంధువులలో, మీ గ్రామాలలో మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి అనే విషయంపై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. సెల్ఫోన్ పోయిందా అయితే టెన్షన్ పడకండి వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ల నుంచి వృద్ధుల వరకు ప్రతిఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయింది. ఒక్కోసారి ఫోన్ కనిపించకపోయినా ఎక్కడైనా పోగొట్టుకున్నా, ఎవరైనా దొంగిలించినా ఆ బాధ వర్ణణాతీతం ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైటను అందుబాటులోకి తీసుకొచ్చిందిఅదే సీఈఐఆర్ అని తెలిపారు. సెల్ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పడిపోయిన దొంగలించబడిన ఫోన్లు దొరికిన సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేసినారు. పోయిన ఫోన్లు మళ్లీ దొరకదు అనుకున్నాము కానీ పోలీసులు నూతన టెక్నాలజీ ఉపయోగించి ఫోన్లు రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేసి హుస్నాబాద్ డివిజన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ లక్ష్మారెడ్డి, డివిజన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులకు పదవి విరమణ సహజమే



**రాయపోల్ జూలై 30 (ప్రజా జ్యోతి** ప్రభుత్వ ఉపాధ్యాయులకు పదవి విరమణ సహజమేనని సెక్టోరియల్ అధికారి రామస్వామి అన్నారు.రాయపోల్ మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన అంజిరెడ్డి కి మండల లోని బేగంపేట లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో బుధవారం ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులు పనిచేస్తున్నప్పుడు చేసిన సేవలే చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఉపాధ్యాయ వృత్తి అనేది ఎంతో గొప్పనైనది అన్నారు. అంజిరెడ్డి శేష జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఓ రంగనాథ్, ఎంఈవోలు సత్యనారాయణ రెడ్డి, గజ్జల కనకరాజు, వెంకట రాములు, ఉదయ్ భాస్కర్, మాధవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్ రెడ్డి, నిర్మల, నాగరాజు, సుధాకర్ రెడ్డి, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగభూషణం, హరిహర ప్రసాద్ మరియు ఉపాధ్యాయుల బృందం సిఆర్పిలు యాదగిరి, స్వామి, ఎల్లా గౌడ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ






**మేడిపల్లి :** రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని వేములవాడ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం రోజున వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి మండలంలోని పీఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నూతనంగా మంజూరైన 480 కొత్త తెల్ల రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేములవాడ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ కోసం పాటు పడుతుందని, వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. రేషన్ కార్డు అనేది నిరంతర ప్రక్రియ అని వాటిలో మార్పులు ? చేర్పులు చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు ద్వారా మనిషికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తున్నదని సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి, మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేస్తున్నదని వీటన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం కొత్త కార్డు రాని వారు ఇబ్బందులు పడాల్సిన పని లేదని, రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఒక ఆత్మగౌరవమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి పేదవాడి అవసరాన్ని గుర్తించిందని తెలిపారు. ఇందులో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డు అందిస్తోందని అన్నారు. ఈ కార్డు పంపిణీ ప్రక్రియ నిరంతరమని, ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, నియోజకవర్గంలో తొలి విడతగా 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. రానున్న కాలంలో ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని అన్నారు. రేషన్ కార్డుల్లో పేర్లు లేకపోవడం వల్ల మహిళలే ఎక్కువగా ఇబ్బంది పడ్డారని, మహిళల పేరు నమోదు అవ్వడమే కాకుండా, కుటుంబ రేషన్ కార్డులో యజమానిగా ఉండడం మంచి విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మార్వో, ఎంపిడిఓ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

**వెల్దుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**వెల్దుర్తి ప్రజాజ్యోతి జూలై 30** వెల్దుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేయలేదని, కాంగ్రెస్ నాయకులు హిస్టారీతిగా మాట్లాడొద్దని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. గత ప్రభుత్వ హాయంలో మంజీరా మీద ఏడు చెక్ డ్యాములు, హల్దీ వాగు పైన 4 చెక్ డ్యాములు, గత ప్రభుత్వ హయాంలో కట్టినవి కావాఅని, తూప్రాన్ నుండి నర్సాపూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మించింది కాంగ్రెస్ నాయకుల కళ్ళకు కనబడడం లేదాఅని, వెల్దుర్తి ఉప్పులింగాపూర్ నర్సాపూర్ హెడ్ క్వార్టర్రో 600 డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం పూర్తి ఐ లబ్ధిదారులకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న సమయంలో ఎన్నికల కోడ్ వలన ఆగిపోయిన విషయం ఈ కాంగ్రెస్ నాయకులకు తెలియదాఅని ఎద్దేవ చేశారు. వెల్దుర్తి మండలం లోని వెల్దుర్తి హెడ్ క్వార్టర్లు 10 ఫీట్లున్న రోడ్డును మధ్యలో డివైడర్ నిర్మించి 60 ఫీట్ల రోడ్డుగా తీర్చిదిద్ది రోడ్డు వైండింగ్లో కోల్పోయిన బాధితులకు 100 డబుల్ బెడ్రూంలు వెల్దుర్తి హెడ్ క్వార్టర్లో కట్టిచ్చి ఇచ్చింది నిజం కాదాఅని వారు అన్నారు. ఉప్పు లింగాపూర్ లో పేదలకు 48 డబుల్ బెడ్ రూములు ఇచ్చింది ఈ నాయకులకు కనబడడం లేదాఅని, నియోజకవర్గంలో అన్ని మండలాల్లో అర్హులైన పేద ఎస్సీలను ఎంపిక చేసి మూడు ఎకరాల భూములు ఇచ్చింది ఈ కాంగ్రెస్ నాయకులకు కనిపించడం లేదాఅని, నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల దశాబ్దాల నర్సాపూర్ హెడ్ క్వార్టర్ లో వంద పడకల ఆసుపత్రి నిర్మించింది గత ప్రభుత్వం మే అన్నారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో వైకుంఠధామాలు పల్లె ప్రకృతి వనాలు ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ అందజేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని, ప్రతి క్లస్టర్లో రైతులు చర్చించుకోవడానికి వ్యవసాయ అధికారులను సంప్రదించి వాళ్ళ పంటలను సంరక్షించుకోవడానికి ఒక చోటు ఉండాలనే ఉద్దేశంతో మూడు నాలుగు గ్రామపంచాయతీలను కలిపి ఒక క్లస్టర్ గా చేసి రైతు వేదికలు నిర్మించింది గత కెసిఆర్ ప్రభుత్వం అన్నారు.



పర్యాటక కేంద్రంగా విరాసిల్లుతున్న నర్సాపూర్ ఫారెస్ట్ ను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో అర్బన్ ఫారెస్ట్ నిర్మించి పర్యాటకుల కోసం ఆహ్లాదం పెంపొందించాలనే ఉద్దేశంతో డెవలప్ చేస్తే అదే అడివి మధ్యలో ప్యారా నగర వద్ద హైదరాబాద్ చెత్త తెచ్చి అడవి మధ్యలో డంపింగ్ యార్డ్ నిర్మిస్తే నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కనీసం వ్యతిరేకించారా, అదే డంపింగ్ యార్డ్ అక్కడ నిర్మించ వద్దని ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమం నడిపింది నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు కాంగ్రెస్ నాయకులకు ఎంతసేపు గత ప్రభుత్వాన్ని విమర్శించడం ఒక్కటే తెలుసని, తప్పితే మీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మంది మీద నిందలు వేయడం ఎందుకని, ఇకనైనా మీ పద్ధతి మార్చుకొని ప్రజలకు మంచి చేయండి. మీరిచ్చిన హామీలను నెరవేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలోకి రండి అప్పుడు ప్రజలు నిర్ణయిస్తారు ఏ ప్రభుత్వం ఏం చేసిందో అన్నారు. ఇకనైనా మీ పిచ్చి మాటలు కారు కూతలు బంద్ చేయండని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వంచ భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, శెట్టిపల్లి నర్సింలు, ప్రతాపరెడ్డి, అశోక్ రెడ్డి, అశోక్ గౌడ్, వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి, శాకారం శ్రీనివాస్ గౌడ్, పాలంచ శేఖర్, మల్లేష్ గౌడ్, శ్రవణ్ కుమార్, సిద్ధి రాములు, ఖజా మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 5 తేదీ సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల మహా ధర్నా

**యు.ఎస్.పీ.సీ పిలుపు**

**కల్హే ర్ /నారాయణఖేడ్, జూలై 30: ప్రజా జ్యోతి.** ఉపాధ్యాయ, పాఠశాల విద్యారంగ సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) ఆధ్వర్యంలో ఆగస్టు 5వ తేదీన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్ఞానమంజరి కోరారు. జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను జ్ఞాన మంజరి సందర్శించారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆగస్టు 1, 2 తేదీల్లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు జరుగుతున్న కారణంగా, మొదట ఆగస్టు 1వ తేదీన నిర్ణయించిన ధర్నా తేదీని ఆగస్టు 5వ తేదీకి మార్చినట్టు తెలిపారు. న్యాయమైన డిమాండ్లు: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, 2023 జూలై నుంచి పీ.ఆర్.సీ పిట్మెంట్ 50 శాతం అమలు చేయాలని, పెండింగ్ జెడ్పి జిపిఎఫ్, జిఎల్ఐ, సరెండర్ లీవ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ బిల్లుల పరిష్కారం చేయాలని, ప్రతి నెల పెండింగ్ బిల్లుల కోసం రూ.700 కోట్లు విడుదల చేయాలని, పెండింగ్ ఐదు డీఏల విడుదల చేయాలని, 5571 పిఎస్ హెచ్ఎం పోస్టుల మంజూరు చేయాలని, బిఎడ్, డిఎడ్ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు పిఎస్ హెచ్ఎంగా పదోన్నతులు కల్పించాలని, మోడల్ స్కూల్, కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేయాలని, గురుకుల పాఠశాలలని ఒకే డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, గురుకుల స్కూల్స్ టైమ్‌టేబుల్ మార్పు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన ధర్నాను జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై ధర్నాను జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ మండల నాయకులు శ్రీ రామ్ నాయక్, జావీద్, మహేష్, దేవదానం, శివకుమార్, ప్రహ్లాద్, పెంటమ్మ, అనిత, పూతలాబాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చిరకాల కోరిక నెరవేరిన వేళ

**జిల్లావ్యాప్తంగా 9964 నూతన రేషన్ కార్డులు జారీ**

**34,730 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు**

**జిల్లావ్యాప్తంగా మొత్తం 44,694 మందికి నూతన రేషన్ కార్డు ద్వారా లబ్ధి**

**చిత్రియాల్ లో నూతన రేషన్ కార్డుల పంపిణీ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



పాపన్నపేట మెదక్ (ప్రజాజ్యోతి) రేషన్ కార్డుల తీసుకోవడంతో ప్రజల చిరకాల కోరిక నెరవేరిన వేళ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.బుధవారం పాపన్నపేట్ మండలం చిత్రియాల్ గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ లో మెదక్ ఆర్డిఓ రమాదేవి, తహసిల్దార్ సతీష్ కుమార్ ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అర్హత గల లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాపన్నపేట మండలంలో స్థానిక శాసనసభ్యులు వారిచే రేషన్ కార్డుల పంపిణీ ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని గ్రామాల వారీగా కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 న ప్రజా పాలన గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు ఇతర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలు దరఖాస్తు చేసుకొని రేషన్ కార్డులు లేవని దరఖాస్తు చేసుకుంటామని తెలపగా ఒక ఫార్మాట్ వారికి అందించి వారు ఇచ్చిన దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హత ఆధారంగా రేషన్ కార్డు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పాపన్నపేట మండలంలో 479 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయగా కుటుంబ సభ్యుల పేర్ల నమోదు 2342 చేసుకున్నారని చెప్పారు. జిల్లావ్యాప్తంగా 9964 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా 34,730 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగిందని. జిల్లావ్యాప్తంగా 44694 మందికి కొత్త రేషన్ కార్డుల ద్వారా లబ్ధి చేకూరింది అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో గదుల సంఖ్యను పెంచాలి

ప్రహరీ గోడ, గేట్ సమస్య పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలక్టరేట్ ఏవో కి వినతి



**జహీరాబాద్, జూలై 30( ప్రజా జ్యోతి న్యూస్ )** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద మధ్య తరగతి విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున అడ్మిషన్స్ అవుతున్నారని, కానీ అక్కడ విద్యార్థులకు సరిపడా క్లాస్ రూమ్స్ లేక పేద విద్యార్థుల అడ్మిషన్స్ వెనక్కి పంపాల్సిన పరిస్థితి ఎదురవుతుందని, దీంతో పాటు కాలేజీకి ఉన్నటువంటి ప్రహరీ గోడలు సరిగ్గా లేక జనాలు లోపలికి వచ్చి పాడుచేస్తున్నారని, గేట్ కూడా సరిగ్గా లేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నారని, వెంటనే అదనపు గదులు, ప్రహరీ గోడ నిర్మించాలని, తక్షణమే ప్రభుత్వం స్పందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ డిమాండ్ చేశారు. ఈరోజు ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏ ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సమస్య పరిష్కారానికి తక్షణమే అధికారులు, ప్రభుత్వం చొరవ తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని రాజేష్ అన్నారు. ఒక వైపు ప్రజా ప్రభుత్వం అని చెబుతున్న ప్రభుత్వం కనీసం పెద ప్రజల పిల్లలు చదివే కాలేజీలో సరిపడా క్లాస్ రమ్స్ కూడా కట్టే పరిస్థితి లేదని ఇది సరైంది కాదని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించాలని అదనపు గదుల నిర్మాణం చేయాలని, సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి టీ అర్జున్ నాయకులు పూజ, వినోద్, సాయి గౌడ్, కోటి రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు

# నూతనసబ్ కలెక్టర్‌ను కలిసిన హౌసింగ్ శాఖ అధికారులు

**కల్హ ర్ /నారాయణఖేడ్, జూలై 30: ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గానికి నూతన సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. ఉమా హారతికి హౌసింగ్ శాఖ అధికారులు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హౌసింగ్ డీఈఈ సతీష్ తివారి, అసిస్టెంట్ ఇంజినీర్లు సత్యనారాయణ, వంశీ, అంకుష్‌లు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాల పురోగతి, ఎదురవుతున్న సమస్యలపై అధికారులు సబ్ కలెక్టర్‌కు సమగ్రమైన వివరాలు అందించారు. అనంతరం సబ్ కలెక్టర్ ఉమా హారతి మాట్లాడుతూ..ఇల్లు అనేది ప్రతి కుటుంబానికీ మౌలిక అవసరం. ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులంతా కృషి



చేయాలని, ఎటువంటి సమస్యలుంటే నేరుగా నా దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# ఆర్థిక అక్షరాస్యత అవగాహణ

**ంయూనియన్ బ్యాంక్ మేనేజర్ సంధ్యారాణి.**


**చిన్నశంకరంపేట(ప్రజాజ్యోతి)** ప్రతి ఒక్కరికి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలగాలనే ఉద్దేశంతో మరో యూనియన్ బ్యాంక్ మేనేజర్ సంధ్యారాణి బ్యాంక్ ఖాతాదారులకు పలు అంశాలపై గురువారం కలిగించారు.ఈ సమావేశంలో ఆమే మాట్లాడుతూ, పీఎం ఎస్బిఐ కింద సంవత్సరానికి రూ.20/- , పి ఎం జె జె బి వై సంవత్సరానికి రూ.436/-చెల్లిస్తే ఏపీఎం పెన్షన్ పథకం, ఇన్సులిన్సుల నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి బ్యాంకు లబ్ధిదారునికి ఇన్సూరెన్స్ కింద పైన చూపించిన డబ్బులు చెల్లించి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ప్రమాదవశాత్తు లబ్ధిదారుడు మృతి అందితే వారి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఎక్కువ అందియని



అందియనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా కేవైసీ, ఆర్ఈ కేవైసీ, ఇంక్లైడ్ మేడ్ డిపాజిట్, సైబర్ క్రైమ్స్ వంటి అనేక అంశాల పట్ల లబ్ధిదారులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ సంధ్యారాణి,సి ఎఫ్ ఐ కౌన్సిలర్ నాగరాజు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బొడ్మట్ పల్లిలో హెచ్‌ఎం భారతం రాజు ఉద్యోగ విరమణ కార్యక్రమం

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** అల్లాదుర్గం మండలం మాందాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు పదవీ విరమణ కార్యక్రమం టేక్మాల్ మండలంలోని బొడ్మట్ పల్లి భద్రకాళి సమేత వీరభద్ర ఆలయ ప్రాంగణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రాజు దంపతులను పి ఆర్ టి యు సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఆయనను ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ.. భారతం రాజు ఉపాధ్యాయ వృత్తిలో 23 సంవత్సరాలు పనిచేసిన కాలంలో ఒక్క రోజు కూడా సెలవు పెట్టకుండా నిబద్ధతతో పని చేసి అందరి మన్ననలు పొందారనీ తోటి ఉపాధ్యాయులు వారిని కొనియాడారు. ఆయన చేసిన సేవలు ,పిల్లల పట్ల ఆయన చూపే ప్రేమ ఆప్యాయత మాలో ఎల్లప్పుడూ చిరస్థాయి నిలిచిపోయాయని మందాపూర్ గ్రామ పెద్దలు అన్నారు. భరతం రాజు మాట్లాడుతూ.. మా అమ్మ నాన్న చాలా కష్టపడుతూ నన్ను చదివించారు.మా నాన్న క్రమశిక్షణతో పెంచిపోషించారు. నేను ఉపాధ్యాయ వృత్తిలో చేరినప్పటి నుండి ఇప్పటి వరకు ఏ ఒక్క సెలవు వాడకుండా పాఠశాలకు వెళ్ళడమే ఇష్టం గా భావించానని అన్నారు.పిల్లలను కోపంతో కాకుండా ప్రేమతో దగ్గరకి తీసుకొని చదువు చెప్పాలని మా అమ్మ చెప్పిన మాటను గుర్తు పెట్టుకొని అదే మార్గంలో నడిచానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ యుటిఎస్ మండల అధ్యక్షులు బి.జనార్ధన్, తాళ్ల శ్రీనివాస్ పిఆర్ టియుటిఎస్ మెదక్ జిల్లా, పి ఆర్ టి యు టి ఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు సుంకరీ కృష్ణ , అల్లాదుర్గ్ మండల ఎంఈఓ జి .ధనుంజయ గౌడ్, కాంప్లెక్స్ హెచ్ యం లక్ష్మణ్ ,పిఆర్టియు టీఎస్




స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ కే. సత్యనారాయణ, సీనియర్ నాయకులు పి. కిష్టయ్య ,పిఆర్ టియుటిఎస్ అల్లాదుర్ మండలం జనరల్ సెక్రెటరీ రంజ్యానాయక్,హెచ్ యం రమేష్ ముస్లాపూర్, మందాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కుంచారపు విజయభాస్కర్, రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజు, ఏఏపిసిడి జ్యోతి,మాందాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి, అల్లాదుర్గ్ మండలం పిఆర్టియు టిఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు తలారి రాందాస్,సత్యనారాయణ, అల్లాదుర్గం మండలంలోని సంఘ నాయకులు నాగరాజు , హలీం, కృష్ణ, అలీముద్దీన్ ,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పీఎంశ్రీ హై స్కూల్ శిలాఫలకం ఆవిష్కరణ

**హవెలి ఘన్ పూర్ (ప్రజాజ్యోతి)** ఉత్తమ పీఎం శ్రీ పాఠశాలలో ఎంపిక లో భాగంగా మెదక్ జిల్లా నుండి హవేలీ ఘనపూర్ మండల పరిధిలోనీ . ఉన్నత పాఠశాల




కూచన్ పల్లి ఎంపిక కావడం పట్ల బుధవారం హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని ఉన్నత పాఠశాల కూచన్ పల్లి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నుంచి ఉత్తమ పియం శ్రీ పాఠశాలగా ఎంపికైన సందర్భంగా తమ పాఠశాల సంబంధించిన శిలాఫలకాన్ని పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో మండల విద్యాధికారి మధుమోహన్ , సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉత్తమ పిఎంశ్రీ స్కూల్ ఎంపిక కావడంతో పాఠశాలకు కంప్యూటర్లు, సంగీత పరికరాలు , సైన్స్ ల్యాబ్లు గ్రంథాలయం ,కిచెన్ గార్డెన్. అదనపు తరగతి గదులు, వంటి ఎన్నో సౌకర్యాలు పాఠశాలకు సమకూర్చబడ్డాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ మధుమోహన్ ఈ సందర్భంగా తెలిపారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో ఉపయోగక రమైన అన్ని రకాల వసతులు ప్రభుత్వ పాఠశాలలో సమకూర్చబడుతున్నాయని ,ఈ సందర్భంగా వారు పోషకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ సుకన్య మేడం, పంతంగి శ్రీనివాస్, ఎల్ మల్లారెడ్డి, రాజేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి శశి కుమార్ ,ఎల్లం , రాజు, వినోద్ సంతోష్ కుమారి కృష్ణవేణి ,.గంగమణి, టి.శ్రీనివాస్, శశి కుమార్ రెడ్డి మరియు మండల సిబ్బంది సందీప్ గిరి , గంగాధర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ చలనచిత్ర నటుడుసోను సూద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన అభిమానుల

**కల్హ ర్. 30.జూలై ప్రజా జ్యోతి** ప్రముఖ సామాజిక సేవాకర్త డి ఓం ప్రకాష్ గారి ఆధ్వర్యంలో ఘనంగా సోనుసూద్ 52వ జన్మదిన వేడుకలు జరపడం



జరిగింది భారతీయ నటుడు చలనచిత్ర నిర్మాత మెడల్ మానవతావాది మరియు పరోపకారి కోవిడ్ సమయంలో అనేకమందిని సహాయం చేసినటువంటి గొప్ప మనసున్న వ్యక్తి సోను సూద్ అని ఓం ప్రకాష్ గారు కొని ఆడారు ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ శ్రీను రమేష్ సుశీల్ కుమార్ పల్లె పాండు తదితరులు పాల్గొన్నారు

## పాడి గేదె మృతి,,

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 30:** శివ్వంపేట మండలం భీమ్లా తాండ పంచాయతీ పరిధిలోని తౌరియా తండాలో జరుపుల భీమాకు చెందిన పాడి గేదె అనారోగ్యంతో మృతి చెందింది. గిరిజన రైతు పాడి గేద పాలతో జీవనం సాగిస్తున్నాడు,పాడి గేదె విలువ సుమారు 1,20,000 ఉంటుందని



అన్నారు.రైతు మాట్లాడుతూ సకాలంలో వైద్యం అందక గేద మరణించిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తనకు సహాయం,ఉపాధి కల్పించాలని రైతు కోరారు,

# అమలుకు నోచుకోని కాంగ్రెస్ హామీలు

-మాయమాటలు చెప్పి మోసం చేస్తున్న కాంగ్రెస్
-స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామనే సాకుతో బీసీ రిజర్వేషన్ల డ్రామా
-కాంగ్రెస్ హామీలను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం
-చౌటకూర్ మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్



**అందోలు, జూలై 30, (ప్రజా జ్యోతి):** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఎన్నో హామీలు ఇంకా అమలుకు నోచుకోలేదని చౌటకూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ విమర్శించారు. ఆగస్టు 1, 2 తేదీలలో ఆందోలులో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పర్యటన సందర్భంగా ప్రవీణ్ ముదిరాజ్ ప్రజా జ్యోతి తో చిట్ చాట్ చేశారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీ ఏమైందని ప్రశ్నించారు. పెంచుతామన్న ఆసరా పింఛన్లు ఏమయ్యాయన్నారు. 18 ఏళ్లు నిండిన మహిళలకు మహాలక్ష్మి పథకం కింద అందిస్తామన్న 2500 ఎప్పుడు ఇస్తారో చెప్పాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించి, నిరుద్యోగ యువకుల నుండి తీసుకున్న అప్లికేషన్లు ఎందుకు పక్కన పెట్టారో చెప్పాలన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అమలుకు నోచుకోని కాంగ్రెస్ పార్టీ హామీలు అనేకం ఉన్నాయన్నారు. హామీలు అమలు చేయడం చేతగాకనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదని, బీసీలకు రిజర్వేషన్లు అంటూ కొత్త నాటకానికి తెరలేపి మరికొన్ని రోజులు స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసే డ్రామా జరుగుతున్నదని అన్నారు. కాంగ్రెస్ హామీలను ప్రజాక్షేత్రంలో ఎండ కడతాం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన నేతలు నేడు మారు మాట్లాడడం లేదని అన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి.. రాష్ట్రం అప్పుల్లో ఉంది, ఎక్కడా అప్పు దొరకడం లేదు అని స్వయంగా రాష్ట్ర సీఎం అనడం కాంగ్రెస్ పార్టీ చేతగానితనానికి నిదర్శనం అని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని, ప్రభుత్వ అసమర్ధతను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం అని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. మీనాక్షి నటరాజన్ ను ఆందోల్ పల్లెల్లో పాదయాత్ర చేయమనండి ఆందోల్ నియోజకవర్గంలో మీనాక్షి నటరాజన్ పాదయాత్ర కు వస్తున్నారని హడావిడి కొనసాగుతోందని, వారి పాదయాత్ర హైవే రోడ్లమీద కాకుండా ఆందోలు నియోజకవర్గంలోని పల్లెల్లో రోడ్ల పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందో అందరికీ తెలిసేందుకు నటరాజన్ పాదయాత్ర ఆందోల్ పల్లెల్లో చేపట్టే లాగా చూడాలని ప్రవీణ్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఆందోల్ నియోజకవర్గ అభివృద్ధిని కుంటుపడిందని, ఆ అక్కసుతోనే ప్రజలంతా ఆందోలులో మార్పు కోరుకున్నారని అన్నారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసే నాయకులు అధికారంలో ఎక్కువ కాలం మనలేరని, ఆందోలును అభివృద్ధికి ఆమడ దూరం ఉంచాలనే గత ప్రభుత్వ పరంపరను మంత్రి దామోదర ఇంకా కొనసాగిస్తున్నారని అన్నారు. మంత్రి దామోదర ఇలాకాలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, చౌటకూర్ మండలంలో మరీ దారుణంగా ఉన్నాయని అన్నారు. పల్లె రోడ్లు బాగుపరచడానికి ఈ ఐదేళ్ల కాలం సరిపోయేలాగా లేదని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలు పట్టని కాంగ్రెస్ ను మండలంలో చిత్తుగా ఓడిస్తామన్నారు.

# మెదక్ జిల్లా ను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశం



మెదక్ (ప్రజాజ్యోతి), 30 జూలై : మెదక్ జిల్లా ను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఐడీవోసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, పోలీస్, వైద్య, అగ్రికల్చర్, విద్య, సంక్షేమ, డ్రగ్ ఇన్స్పెక్టర్ మెదక్ జిల్లాను గంజాయి సాగు చేస్తున్నట్లు పట్టుబడి కేసులు నమోదు అయితే అటువంటి వారిపై ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వ పథకాలు పూర్తిగా రద్దు అవుతాయన్నారు.మనోరాబాద్ తూప్రాన్ ఏరియాలో పరిశ్రమల ఉంటాయని వలసవాదులు , యువత కంపెనీలలో పనిచేస్తూ డ్రగ్స్ సేవించడం కలిగి ఉండడం ఉంటాయన్నారు. చెక్ పోస్టు ఏర్పాటు చేసి రవాణాను అడ్డుకొని డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే అనర్ధాలపై యువతకు అవగాహన కల్పించాల న్నారు.ఖరీఫ్ పంట సాగు చేయలేని సాగుకు యోగ్యంలేని ప్రదేశాల్లో ఎక్కువగా గంజాయి పండించే అవకాశం ఉందని అటువంటి వాటిపై వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ నిర్వహించి నివేదికల సమర్పించాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో బాధ్యతగా పని చేయాల న్నారు.వాటిని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కృషి చేయాలన్నారు.పోలీస్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో గతంలో గంజాయి పండించే సరఫరా చేసిన వాటిపై నిగా పెంచాలన్నారు సీజ్ చేసిన డ్రగ్స్ ప్రాధాన్యత క్రమంలో డిస్పోస్ చేయాలన్నారు చికెన్ సెంటర్స్, పాఠశాలలు, హాస్టల్ బిల్డింగ్స్ లలో సెలవు దినాల్లో యువత డ్రగ్స్ వాడే అవకాశం ఉన్నందున వాటిపై నిఘా పెంచాలన్నారు. తండాలు రిమోట్ ఏరియాలలో జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి వారికి మద్యం అమ్మ రాదని బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామస్థాయి అభివృద్ధి కమిటీల ద్వారా మాదకద్ర వ్యాల నిర్మూలనకు సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ నిషేధిత డ్రగ్స్ ను అమ్మకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు జిల్లాలో ఉన్న వైన్ షాపులు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దా లని ప్లాస్టిక్ వాడినా కలిగి ఉన్న కేసులు నమోదు చేస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా పోలీస్ యంత్రాంగం నిరంతర తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుంది జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొడపాక కు 78

డ్యూయెల్ డెస్క్ బెంచిలు
ప్రారంభించిన హెచ్ ఎం ఆరోగ్యం



**పాపన్నపేట ప్రజాజ్యోతి (మెదక్) .జులై 30:** పాపన్నపేట్ మండలం కొడపాక జిల్లా పరిషత్తు ప్రాథమిక పాఠశాల కు డెస్క్ బెంచీలు విద్యాశాఖ కేటాయించింది. 1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు ఐదు తరగతి గదులలో బెంచి లు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కొడపాక కాంప్లెక్స్ ప్రదనోపాధ్యాలు కొండవీటి ఆరోగ్యం తరగతి గదులను లాంచనంగా ప్రారంభించారు.ప్రాథమిక పాఠశాల కొడపాకకు నూతనంగా 78 (డ్యూయెల్ డెస్క్ బెంచెస్) లు రావడం జరిగింది .విద్యార్థులు అందరూ ఆనందంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతకుమారి మరియు ఉపాధ్యాయులు వెంకటేశం, సిద్ధిరాములు, సురేష్, మదన్మోహన్,వెంకటేష్, బాల మల్లేష్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



**తూప్రాన్ ప్రజాజ్యోతి జులై 30** ఇంటర్ నేషనల్ డైరెక్టర్ లయన్ ఘంటమనేని బాబురావు జన్మదిన సందర్భంగా ఘనంగా బుధవారం తుప్రాన్ ఆశాజ్యోతి డయగ్నాస్టిక్ సెంటర్ లో అమ్మ నాన్న వృద్ధాశ్రమం వారికి, పేషెంట్లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఘంటమనేని బాబురావు జన్మదిన వేడుకతో క్లబ్ మరింత విశిష్ట స్థాయికి చేరిందన్నారు. తూప్రాన్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పల్లెర్ల రవీందర్ గుప్త, పచ్చిమట్ల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆశా జ్యోతి డయాగ్నొస్టిక్ సెంటర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో తూప్రాన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు, లయన్ కుమ్మరి రమేష్, లయన్ బలరాం రెడ్డి, లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ పుట్ట వెంకటేష్ డెకరేషన్, లయన్ వంగ భాస్కర్ రెడ్డి క్యాటరింగ్, లయన్ పల్లెర్ల బాలేష్ గుప్త, లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, లయన్ నీల ప్రవీణ్ కుమార్ గుప్త, లయన్ నేతి సాగర్ గుప్త, లయన్ సి.అర్. ప్రవీణ్ కుమార్ గౌడ్, లయన్ నాగరాజు గుప్త, లయన్ మచ్చ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రెడ్డి వివాహ వేడుకలో పాల్గొన్న యువ నాయకుడు పోతుల మహిపాల్ రెడ్డి



**కల్హే ర్ /నారాయణఖేడ్, 30.జూలై.ట(ప్రజా జ్యోతి.** ఈ సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ విధులు నిర్వహిస్తున్న శంకర్ రెడ్డి వివాహం మానసతో నారాయణఖేడ్‌లోని హెచ్ఆర్ ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ శుభవేళకు రాజకీయ ప్రముఖులు, బంధుమిత్రులు పెద్దఎత్తున హాజరయ్యారు. ముఖ్యంగా మనూర్ మండల మాజీ ఎంపీటీసీ పోతుల సంగారెడ్డి కుమారుడు, యువ నాయకుడు పోతుల మహిపాల్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు కైసర్ వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారితో పాటు రాములు, ఆంబోజి తదితరులు కూడా పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ అందోల్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి దామోదర





**అందోలు, జూలై 30, (ప్రజాజ్యోతి):** ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ అందోల్ పర్యటన లో భాగంగా చేపట్టనున్న పాదయాత్ర లో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున తరలివస్తున్న కార్యకర్తలకు అవసరమైన ఏర్పాట్లను మంత్రి దామోదర్ రాజనర్సింహ్ బుధవారం పరిశీలించారు. అందోల్ నియోజక వర్గంలో ఆగష్టు 1, 2 వ తేదీలలో ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆందోలులో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్ క్షేత్ర స్థాయి లో ముందస్తు ఏర్పాట్లను కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. అందోలులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ను పరిశీలించారు. మీనాక్షి నటరాజన్ గారి పర్యటనలో ఆగష్టు 2న అందోల్ పట్టణంలో నిర్వహించే శ్రమదానం కార్యక్రమ ఏర్పాట్లు, కార్యకర్తలతో ముఖాముఖీ సమావేశం ఏర్పాట్ల పై ముఖ్య నాయకులతో చర్చించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనీ మంత్రి ముఖ్య నాయకులకు సూచించారు. కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యాక్షులు సంగమేశ్వర్, ముఖ్య నాయకులు సురేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, మార్కెఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు డాకూర్ మధుసూదన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మాజీ కౌన్సిలర్లు చిట్టిబాబు, శంకర్, యువనాయకులు మల్లేశం ముదిరాజ్, పృథ్వి రెడ్డి, వినయ్ గౌడ్, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపల్లి డిసిఎంఎస్ ఎరువుల షాపు ఆకస్మిక తనిఖీ

ఎరువులను అధిక ధరకు విక్రయిస్తే చర్యలు

... జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య.

**సంగారెడ్డి , జిల్లా 30 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :=** సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లి డిసిఎంఎస్ ఎరువుల షాపును బుధవారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ చేసారు. ఫర్టిలైజర్ షాపులో యూరియా స్టాక్ ను పరిశీలించారు. రోజువారీగా స్టాకు వివరాలు బోర్డుపైన ప్రదర్శించాలని అన్నారు. ఈపాస్ మిషన్ ద్వారానే రైతులకు ఎరువులు అమ్మాలన్నారు. అనంతరం ఒక రైతుతో కలెక్టర్ ఫోన్లో మాట్లాడారు. రైతులకు ఎరువులను అధిగ ధరకు ఎమ్మార్పీ రేటు కన్నా ఎక్కువ రేటుకు అమ్మారని తెలియజేయడంతో జిల్లా కలెక్టర్ యూరియాను రైతులకు అధిక ధరకు విక్రయించినందుకు షాపును సీజ్ చేయమని డిఏఓ కు కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రస్తుతం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రైతులు డీలర్ల వద్ద కొనుగోలు చేసే విత్తనాలు ఎరువులకు సంబంధించిన రసీదులను విధిగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఫర్టిలైజర్ దుకాణదారులు విధిగా తమ స్టాక్ బోర్డును అందరికీ కనపడే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎరువుల కొరత తలెత్తకుండా అధికారులు వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ ,మండల వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు .



# ఎరువుల అమ్మకాలు నిలిపివేస్తూ స్టాప్ సేల్ నోటీస్




**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై30** యూరియా, ఏం ఓ పి, ఎస్ ఎస్ పీ ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్న శ్రీ భాగ్యలక్ష్మి ట్రెడర్స్ కు అట్టి ఎరువులను అమ్మకాలను మాత్రమే 21 రోజులు ఎరువుల అమ్మకాలు నిలిపివేస్తూ స్టాప్ సేల్ నోటీస్ ఇవ్వడం జరిగిందని కౌడిపల్లి వ్యవసాయ అధికారి స్వప్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా ఎరువులను పిఓఎస్ మిషన్ల ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని తప్పనిసరిగ రైతు యొక్క ఆధార్ కార్డు వివరాలను లేదా వారి వెలిముద్రలు తీసుకోని మాత్రమే విక్రయించాలని డీలర్లు ఎప్పటికప్పుడు వివరాలు సరి చేసుకోవాలని ఏరువుల లభ్యతను బోర్డుపైన ప్రదర్శించాలని ఎమ్మాపి ధరలకు మించి ఎరువులు అమ్మితే ఎరువుల నియంత్రణ చట్టం 1985 అతిక్రమించినట్లయితే చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఏవో స్వప్న జాదవ్ తెలిపారు. రైతులు తప్పనిసరిగా నియమిత సిఫార్సు మేరకే ఎరువులను వాడాలని మోతాదుకు మించి ఎరువులను వాడడం వల్ల చీడ పీడలు ఎక్కువగా సోకే అవకాశం ఉందనీ అన్నారు. ముఖ్యంగా యూరియా వాడకాన్ని తగ్గించాల్సింది గా రైతులను కోరడం జరిగింది.

## అంగన్వాడి కేంద్రాల వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించాలి

సిడిపిఓ హేమా భార్గవి



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 30:** అంగన్వాడీ కేంద్రంలో వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ హేమా భార్గవి అన్నారు, బుధవారం శివ్వంపేటలో ఐసిడిఎస్ శివ్వంపేట సెక్టార్ సమావేశానికి సిడిపిఓ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు ఉన్నట్లయితే గ్రామపంచాయతీ కి సమాచారం అందించి శుభ్రం చేసేలా చూడాలని తెలిపారు. దీంతోపాటు కేంద్రాల వద్ద కోతులు, కుక్కలు, పశువుల బెడద ఉంటే పంచాయతీ కార్యదర్శి సమాచారం ఇవ్వాలని తెలిపారు.అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించి పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య ఆటపాటలతో విద్యాబోధన చేయాలన్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో శివ్వంపేట సూపర్వైజర్ సంతోష,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు.సంగారెడ్డి నియోజకవర్గంలోని నియోజకవర్గనికి చెందిన 23లక్షల 90000 విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అమలు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నారు తప్ప కొత్తగా అభివృద్ధి పనులు చేసింది ఏమీ లేదని అన్నారు.కాంగ్రెస్ పాలనలో శంకుస్థాపన చేసి పనులు మాత్రం ప్రారంభం కావడంలేదని కాంగ్రెస్ పాలనలో సంగారెడ్డి నియోజకవర్గం అభివృద్ధికి దూరం అవుతుంది..కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది ఎన్నికలు పెట్టడానికి చేతకావడం లేదన్నారు.గత ప్రభుత్వంలో కేసీఆర్ హరీష్ రావు చింత ప్రభాకర్ కృషితో వచ్చిన మెడికల్ కాలేజీని మీరు ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తు పక్క నియోజకవర్గం ఆందోల్ లో అభివృద్ధి పనులు చేస్తుంటే లోకల్ గా ఉన్న సంగారెడ్డి కాంగ్రెస్ నాయకులు ఏం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు.కార్యక్రమంలో కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు విట్టల్, మాజీ జెడ్పిటిసి పాండురంగం, కోనాపూర్ మాజీ ఎంపీటీసీ గోవర్దన్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, నాగయ్య, మల్లేశం,షఫీ, పార్టీ కార్యకర్తలు నాయకులు లబ్దిదారులు ఉన్నారు.

# ముఖ గుర్తింపు తో పెన్షన్ ఇవ్వడం వల్ల అక్రమాలకు చెక్

: పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్

వృద్ధులకు వేలిముద్రలు రాని వారికి ఈ యాప్ ఎంతో ప్రయోజనం

పోతిరెడ్డిపల్లి మున్సిపల్ వార్డు కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

**సంగారెడ్డి , జూలై 30 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ముఖ గుర్తింపు యాప్ ద్వారా పెన్షన్లు ఇవ్వడం వల్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు అని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. బుధవారం సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని పోతిరెడ్డిపల్లి వార్డు కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వృద్ధులు వికలాంగులు, ఒంటరి మహిళ లకు ప్రభుత్వం ఆర్థికంగా చేయూతని ఇవ్వాలన్న ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ప్రభుత్వ చేయూత పెన్షన్లను ముఖ గుర్తింపు ప్రత్యేక ఆప్ ద్వారా అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈముఖ గుర్తింపు యాప్ తో పెన్షన్లు ఇవ్వడం వల్ల వృద్ధులు వేలిముద్రలు రాని వారికి ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రభుత్వం నిరుపేద చేయూత ఇవ్వాలని ఉద్దేశంతో చేయూత పథకం వలన ప్రతి నెలా లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులను ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు బిల్ కలెక్టర్ లు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ద్వారా నూతనంగా ప్రభుత్వం రూపొందించిన ముఖ గుర్తింపు ప్రత్యేక యాప్ ద్వారా పెన్షన్ అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో పెన్షన్ దారులు మృతి చెందితే సంవత్సరాల తరబడి ప్రభుత్వానికి విషయం తెలియజేయకుండా డబ్బులు స్వాహా చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఆలాంటి సంఘటనలు ఈ ప్రత్యేక యాప్ ద్వారా ఇక మీదట సాగవు అన్నారు. ఆధార్ కార్డు డేటా అనుసంధానం తో ఈ విధానం ఈ నెల నుంచి ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కొత్త విధానంలోనే పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పింఛన్ విభాగం సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి పంపిణీ పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.ఎక్కడైనా సాంకేతిక సమస్యలు అప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ వినూత్న ప్రయోగం ద్వారా పింఛన్ లబ్ధిదారులకు నిత్య అవసరాలకు నిధులు సకాలంలో అందేలా అధికారులు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డి ఆర్ డి ఓ సూర్య రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అబద్ధాలు ప్రచారం చేస్తే ఖబర్దార్

అధికారం కోసం ప్రతిపక్షం మీద దుమ్మెత్తిపోయడం

చంద్రపాల్ కు వెన్నతో పెట్టిన విద్య

మేం నిద్రలేపితే కాంగ్రెస్ పార్టీ

నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టడం సిగ్గుచేటు

విజయపాల డైరీ డైరెక్టర్ కార్యాలయం మెదక్ లోనే కొనసాగించడం

బిఆర్ఎస్ పార్టీ విజయమే

ఈ ఐదేండ్లు నిద్రపోనియ్యకుండా అభివృద్ధిని చేయిస్తాం.

మెదక్ మున్సిపల్ మాజీ చైర్మెన్ ఆరేళ్ళ మల్లిఖార్జున్ గౌడ్.

**మెదక్ (ప్రజాజ్యోతి ) మెదక్ జిల్లాలో** పాడిపరిశ్రమలకు పెట్టింది పేరుగా విజయడైరీ పాల సెంటర్ ను కొనసాగిస్తున్న తరుణంలో రాత్రికి రాత్రి మెదక్ జిల్లాలోని డిడి కార్యాలయాని సంగారెడ్డి జిల్లాకు తరలించుతున్నారన్న విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిద్రలేపితే కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి డెవలప్మెంట్ విజన్ ఉన్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అని వారికి వారే ప్రగల్భాలు పలుకడం హాస్యాస్పదమని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మెన్ ఆరేళ్ళ మల్లిఖార్జున్ గౌడ్ ఆరోపించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ కన్వీనర్ మామిండ్ల ఆంజనేయులు, న్యాయవాది జీవన్ రావు లతో కలిసి మంగళవారం వారు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున్ గౌడ్ మాట్లాడుతూ.. అబద్దాల పునాది మీద కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయం చేయడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. అధికారం కోసం ప్రతిపక్షం మీద దుమ్మెత్తిపోయడం ఆనాటి మాజీ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్ కు వెన్నతో పెట్టిన విద్య అని ఆయన దూయ్యాబట్టారు. అధికారం కోసం అబద్దపు ప్రచారాలు చేస్తే ఖబర్ధార్ అని ఆయన హెచ్చరించారు. ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యేకు మెదక్ అభివృద్ధి పై డెవలప్ మెంట్ విజన్ ఉందని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. అధికారం వచ్చాక 20 నెలలు



పూర్తి అయినా పట్టణంలోని మూడు చౌరస్తాలను సుందరీకరణ చేస్తానన్న విషయం ఏమైందని ఆయన ప్రశ్నించారు. పట్టణ పార్టీ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిండ్ల ఆంజనేయులు మాట్లాడుతూ మాజీ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్ అబద్దాని నిజం అని చెప్పడంలో మీరు పూర్తిగా విఫలం అయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. పట్టణంలోని 5వ వార్డులో ఫౌండేషన్ వేసిన దానిని అడ్డుకున్నది మీ ప్రభుత్వం కాదా అని ఆయన ప్రశ్నించారు. సాక్ష్యాత్తు మున్సిపల్ కమీషనర్ పట్టణంలో నీరు రావని లెటర్ విడుదల చేసిన విషయం తెలిసిందే.ఆ తరువాత జిల్లా కలెక్టర్ ను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కలిస్తే మరమ్మత్తులు ఉన్నాయని పేర్కొన్నారన్న విషయాని మర్చిపోయారన్నారు. అబద్ధాన్ని నిజాని చేయడం మానుకోండి. ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా నిలబడి మీ అవినీతిని బట్టబయలు చేస్తామని పేర్కొన్నారు. రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికి పాలకవర్గానికి ఏర్పాటు చేయకపోవడం మీ అభివృద్ధి ఏ మేర ఉందో తెలియజేస్తుందని ఆయన ఎద్దేవ చేశారు.ఈ సమావేశంలో తాజా మాజీ కౌన్సిలర్ లు భీమరి కిషోర్, జయరాజు,ఆర్.కె. శ్రీనివాస్, నాయకులు లింగారెడ్డి,ప్రభు రెడ్డి,మహ్మద్ ఫాజిల్, అజ్మీర స్వామి నాయక్, శ్రీను నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లనారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన అంబేద్కర్ పూలే సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు

అబ్దుల్ రహీం ,

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి



**కల్హే ర్. 30.జూలై. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా ఖేడ్ నూతన సబ్ కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఉమా హారతి కు అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం,ప్రధాన కార్యదర్శి వై పండరి మరియు వారి బృందం మర్యాదపూర్వకంగా కలిసి శాల్వతో సన్మానించి అంబేద్కర్ ఫోటో బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సబ్ కలెక్టర్ కి ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు రహీమ్ వినతి పత్రం అందజేశారు. సబ్ కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన వారిలో అంబేద్కర్ పూలే సేవా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి రాష్ట్ర కార్యదర్శి గౌస్ చిస్తి, ఖేడ్ డివిజన్ అధ్యక్షులు ఎస్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఫోన్లు మంచి పనికోసం ఉపయోగించుకోవాలి.

తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి అడిగితే చెప్పకూడదు.

సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే **193** నెంబరుకు డయల్ చెయ్యాలి.

సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం




**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండలంలోని పలు గ్రామాలలో సైబర్ నేరాల పైన పోలీస్ సిబ్బంది బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ.ఎస్.ఐ మల్లేశం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగహన పెంచుకుని, మరికొందరికి అవగాహన కల్పించాలన్నారు. చదువుకున్న వాళు కూడా ఇటీవల సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. కొరియర్ పేరుతోనూ మోసాలు జరుగుతున్నాయని, చైల్డ్పోర్నోగ్రఫీ, డిజిటల్ అరెస్టులు, ఓటీపీ మోసాలు, లోన్ యాప్, హనీట్రాప్, లాటరీల పేరుతోను, డిబెట్ కార్డు మోసాలు, రూ.10 లక్షలు పెట్టుబడి పెడితే రూ.10 కోట్లు ఇస్తామని, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్ తదితర నేరాలకు పాల్పడుతున్నారన్నారు. స్మార్ట్ ఫోన్లు మంచి కోసం ఉపయోగించుకుంటే జీవితం సాఫీగా ఉంటుందన్నారు. సోషల్ మీడియాలో ఫేక్ ఫొటోలను చూసి ఆకర్షణకులోనై మోసపోకూడదన్నారు. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి ఎక్కువగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. బ్యాంకు ఖాతాలకు స్ట్రాంగ్ పాస్వర్డను సెట్ చేసుకుని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 193 నెంబరుకు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వారు పాల్గొన్నారు.


# మండల విద్యాధికారి పదవీ విరమణ



చదువు నేర్పిన గురువులకు మరపురాని సన్మానం- అరికెల యాదగిరి

వీడ్కోలు తెలిపిన

తోటి ఉపాధ్యాయులు



**వెల్దుర్తి ప్రజాజ్యోతి జులై 30** వెల్దుర్తి మండల విద్యాధికారి అరికెల యాదగిరి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని బుధవారం బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.మెదక్ జిల్లా వెల్దుర్తి మండల పరిధిలో మండల విద్యాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న అరికెల యాదగిరి పదవీ విరమణ అభినందన సభకి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉద్యోగులకు పదవి విరమణ ప్రతి ఒక్కరికి తప్పనిసరి అని ఆమె అన్నారు. అరికెల యాదగిరి సుమారు 40 సంవత్సరాల పాటు ఉపాధ్యాయులుగా ఎందరో విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దారని, అదేవిధంగా ప్రధానోపాధ్యాయులుగా, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుగా, మండల నోడల్ ఆఫీసర్ గా పలు రకాల విధులను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. విద్యార్థులకు బోధించిన పాఠాలతో పాటు ఆయన విద్యార్థులకు అందించిన పలు సూచనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడ్డాయని ఆమె గుర్తు చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ఎస్ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, కోదండ కృష్ణ గౌడ్, అశోక్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, చదువు బోధించిన గురువులు వెంకటరెడ్డి, వెంకటేశం, వెంకటరమణ, మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థిని విద్యార్థులు,గ్రామస్తులు, పాల్గొన్నారు.

# స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్ గా రమాదేవి

పదోన్నతి పొందిన మెదక్ ఆర్ డి ఓ

మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ను కలిసి పూలబోకే అందించిన రమాదేవి

శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



**మెదక్ (ప్రజాజ్యోతి) 30 జూలై** – స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్గా మెదక్ ఆర్డీవో రమాదేవికి పదోన్నతి లభించింది.ఇటీవల ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్లగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46 మందికి పదోన్నతి కల్పించింది. ఇందులో మెదక్ ఆర్డీవో రమాదేవికి పదోన్నతి రావడం పట్ల వివిధ శాఖల జిల్లా అధికారులు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి పొందిన రమాదేవికు జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదోన్నతి బాధ్యతలను మరింత రెట్టింపు చేస్తుందని రెవెన్యూ పరంగా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడంలో రమాదేవి సేవలు. అభినందనీయమన్నారు.

# సెక్టర్ సమావేశంలో సిడిపిఓ హేమ భార్గవి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 30**

అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించాలని కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన చేయాలని నర్సాపూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ హేమ భార్గవి సూచించారు. బుధవారం మండల పరిధిలోని పాంపల్లి అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ హేమ భార్గవి హాజరై రికార్డులను పరిశీలించారు. అలాగే ఆన్లైన్ ,ఆఫ్లైన్ పరిశీలించి చిన్నారుల వయసుకు తగ్గ ఎత్తు బరువులను పరిశీలించారు. అలాగే కిచెన్ గార్డెన్ సందర్శించారు. ఈ సందర్భంగా హేమ భార్గవి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటించాలన్నారు. రికార్డులు ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలన్నారు. చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన చేయాలన్నారు. కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైలాపూర్ సెక్టర్ సూపర్వైజర్ లక్ష్మి, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

## పాఠశాల పట్ల కృషి చేసిన పింకీ బాయ్ సేవలు మరవరానివి.

○ గెజిటెడ్ హెడ్మాస్టర్ దీప్లా

**చిన్నశంకరంపేట(ప్రజాజ్యోతి)** పింకీ బాయ్ పాఠశాల చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని చిన్న శంకరంపేట కాంప్లెక్స్ హెచ్ఎం దీప్లా రాథోడ్ అన్నారు. బుధవారం కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీపీ ఎస్ పాఠశాల గవ్వల పల్లి తాండ పాఠశాలను సందర్శించారు. అకాడమిక్ విషయాలపై తెలుగు ఇంగ్లీష్ సబ్జెక్టులలో విద్యార్థులు చదవడం రాయడం అనే అంశాలను పరీక్షించడంజరిగింది.పాఠశాల మైదానంలో నాటిన ఐదేళ్ల నాటి మొక్కలు నేడు చెట్లుగా మారి పాఠశాలకు పచ్చ తోరణంగా రూపాంతరం చెందడంలో ప్రముఖ పాత్ర వహించిన బానోత్ పింకీబాయి (సానిటరీ వర్కర్) కు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.నాటిన మొక్కలను కంటికి రెప్పలా ఐదు సంవత్సరాల నుండి నీరు పోస్తూ కంప నాటుతూ జంతువులు మొక్కలను తుంచేయకుండా జాగ్రత్త వహిస్తూ సంరక్షించారు. ఎంపీపీఎస్ గవ్వలపల్లి తండా పాఠశాల మైదానంలో తను పెంచిన చెట్లు చల్లని నీడను పరిశుభ్రమైన స్వచ్ఛమైన గాలిని అందిస్తున్నాయి. ఇప్పుడు పింకీ బాయ్ పాఠశాలలో శానిటరీ వర్కర్ గా పనిచేస్తూ పాఠశాల తరగతి గదులు మరియు మైదానాన్ని చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచుతున్నారు.పాఠశాల పట్ల ఉన్న మమకారం తోనే నా ఇంటిలాగ చూసుకుంటున్నానని పింకీ బాయ్ చెప్పడం గమనార్హం. పర్యావరణ పరిరక్షణ పరిరక్షణతో పాటు పాఠశాల ఆవరణ అందంగా కనిపించటానికి పింకీబాయ్ చేసిన కృషి అభినందనీయం.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో గిరిజన విద్యార్థులకు ప్రవేశం దరఖాస్తులు ఆహ్వానం

**సంగారెడ్డి , జులై 30 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట, రామంతపూర్ లో 2025 - 26 విద్యా సంవత్సరంలో 1వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో 6 గురికి (బాలురు-3 , బాలికలు -3) విద్యార్థిని విద్యార్థుల ప్రవేశము కొరకు దరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి వి. నీలిమ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు . విద్యార్థిని విద్యార్థులు తేది :01-06-2018 నుండి 31-05-2019 లోపు జన్మించినవారై ఉండవలెను ఆసక్తి గల వారు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు ఫారము నింపి రెండు ఫోటో లతో పాటు సంబంధిత తహసిల్దార్ చే ధృవీకరించబడిన మీ సేవ నుండి పొందిన కులము మరియు ఆదాయము నివాస ధృవీకరణ సర్టిఫికేట్ మరియు విద్యార్థి పుట్టిన తేది ధృవీకరణ పత్రముతో పాటు తల్లి తండ్రుల యొక్క సంవత్సర ఆదాయము గ్రామ పరిధిలో రూ. 1.50,000/-, పట్టణ పరిధిలో రూ. 2,00,000/- మించి ఉండరాదు. ఒరిజినల్ ధృవీకరణ పత్రములు విడిగా జతపరచవలయును. దరఖాస్తు ఫారములు ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ 2వ అంతస్తు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, సంగారెడ్డి జిల్లా కార్యాలయపు పని వేళలో ఉచితంగా పొందవచ్చని తెలిపారు . దరఖాస్తులను తేది:-08-08-2025 సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయములో స్వీకరించబడును. అదే విదంగా తేది:13-08-2025 రోజున ఉదయం 11:00 గంటలకు జిల్లా కలెక్టర్ సంగారెడ్డి గారి ఆధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల తల్లి తండ్రుల సమక్షములో , ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో డ్రా తీసి ఎంపిక చేయబడును . ఈ అవకాశామును జిల్లా గిరిజన విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు సద్వినియోగం చేసుకోగలరని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి వి. నీలిమ కోరారు.

# హైకోర్టు తీర్పుపై హర్షం

**ఎన్నో ఏళ్ల పోరాటానికి నేడు ఫలితం దక్కింది**

**మహిళా ప్రతినిధుల జిల్లా బాధ్యులు సంతోషి కుమారి**



**మెదక్( ప్రజాజ్యోతి ) 2003** డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఇచ్చిన హైకోర్టు తీర్పుపై మెదక్ మరియు హవేలిఘన పూర్.2003 సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు 20 ఏళ్లుగా పాత పెన్షన్ అమలు చేయాలని కోరుతూ హైకోర్టులో కేసు వేయగా మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంపై పి ఆర్ టి యు టీఎస్ డీఎస్సీ 2003 మహిళా ప్రతినిధుల జిల్లా బాధ్యులు సంతోషి కుమారి , త్రిజేత, విమల, మీనా, విశ్వరూప హర్షం వ్యక్తం చేశారు .బుధవారం రోజు వారు మెదక్ జిల్లా కేంద్రం లో మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల పోరాటానికి నేడు ఫలితం దక్కిందని ఈ తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసేలా చూడాలని వారన్నారు ప్రభుత్వంలో అనాలోచిత విధానాలతో నియామకాలు ఆలస్యం అయ్యాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పుకు అనుగుణంగా ఉపాధ్యా యులు అందరికీ పాత పెన్షన్ అమలు చేయాలని వెంటనే జీవోలను విడుదల చేయాలని వారు కోరారు.

# భూ నిర్వాసితుల ప్లాట్లను పట్టా చేసి ఇవ్వాలి



వర్గల్ మండల కేంద్రంలో టిజిఐసిలో భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు ప్రభుత్వం అందించే ప్యాకేజీలను త్వరగా ఇవ్వాలని,వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు విద్యుత్ సరఫరాను యధావిధిగా కొనసాగు వేయించాలంటూ డిమాండ్ చేస్తూ టీజిఐఐసీ జోనల్ కార్యాలయంలో జోనల్ మేనేజర్ అనురాధకు భూ నిర్వాస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం వర్గల్ గ్రామంలో సర్వే నెంబర్ 1510,1495,1209,854 లో సుమారు 1200 ఎకరాల భూమిని సేకరించి అరకుర నష్టపరిహారం అందించి భూములను బలవంతంగా లాక్కుంది. అలాగే భూములు కోల్పోయిన రైతులకు ప్లాట్లను మంజూరు చేయడం జరిగింది. భూములను మాత్రం కంపెనీలకు కట్టబెట్టి రైతులను నట్టేట ముంచింది. రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందించి రైతులకు ఇచ్చిన ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయించేంతవరకు భూములను కంపెనీలకు ఇవ్వమని డిమాండ్ చేశారు. గత10 నెలల క్రితం భూ నిర్వాసితుల ఇంటి స్థలాలను అన్ని హంగుల్లో అభివృద్ధి పరిచి రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి చేపట్టకపోగా రిజిస్ట్రేషన్ కూడా చేయలేదని వాపోయారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు కేటాయించి రిజిస్ట్రేషన్లు చేసేంతవరకు ధర్నాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ నీ..విమర్శించే స్థాయి బిఆర్ఎస్ లేదు

**కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్**



**సిద్ధిపేట( ప్రజా జ్యోతి )**ఉమంత్రి వివేక్ విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నాయకులకు లేదు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వ్యతిరేకం కాదు అని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు సంకల్పిస్తే కావాలని కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట కెసిఆర్ కుటుంబం లక్షల కోట్లు దండుకున్నారు అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ సమాజం కంటే కల్వకుంట్ల కుటుంబమే బాగుపడింది అని అన్నారు. కాళేశ్వరం పేరిట లక్షల కోట్లు దండుకున్న మీ అవినీతి అంత త్వరలోనే బయటపడుతుంది అని అన్నారు. కావాలని ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డిని బదనాం చేస్తున్నారు అని మండపడ్డారు. 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని మీరు ఇచ్చినట్లుగా అబద్ధాలు చెప్తున్నారు అని మీరు చెప్పే అబద్ధాలు ప్రజలు నమ్మరు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుంటే బిఆర్ఎస్ కు మింగుడు పడడం లేదు అని అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొందేందుకు బిఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై అబద్దాలతో ప్రజల ముందుకు వస్తున్నారు అని అన్నారు. మీరు ఎన్ని కుట్రలు పన్నిన ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్తారు అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మంత్రి వివేక్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి పై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే సహించేది లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్యాదరి మధు గాయాజుద్దీన్ హర్షద్. రాజిరెడ్డి రవితేజ మునీరుద్దీన్ స్నేహిత్ ఫయాజ్ పాల్గొన్నారు

## ఉసిరిక పల్లికి నేడు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి రాక,,

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణ గౌడ్**

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 30:** శివ్వంపేట మండలం ఉసిరిక పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి నర్సాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఉసిరిక పల్లికి విచ్చేయుచున్నారని.అనంతరం సీతారాం తండాలో గిరిజన సోదరుల తీజ్ పండుగ కార్యక్రమంలో పాల్గొంటారని శివ్వంపేట మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా రాజారమణా గౌడ్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

**-బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు**

**-బిజెపి మండల సీనియర్ నాయకులు కర్రే వెంకటేశం**



**వెల్దుర్తి ప్రజాజ్యోతి జులై 30** వెల్దుర్తి మండల కేంద్రంలో స్థానిక సంస్థల కార్యాశాల కార్యక్రమంలో రాగి రాములు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ఒంటరిగా పోటీ చేసి వెల్దుర్తి మండల వ్యాప్తంగా ఎంపీటీసీ, జడ్పీటిసి స్థానాలు దక్కించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ 11 జనాభా ఉన్న ముస్లింలను బీసీలో చేర్చి బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం లో 10 శాతం ముస్లిం రిజర్వేషన్ పోతే కేవలం బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్ అవకాశం లభిస్తుందని, దీంతో బీసీలు తీవ్ర అన్యాయానికి గురవుతారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షాన్ని తీసుకెళ్లి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వద్దకు వెళ్లాలని ముఖ్యమంత్రికి సూచించారు. 10 ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీసీలకు మాత్రమే 42రిజర్వేషన్ అమలు చేస్తే భారతీయ జనతా పార్టీ మద్దతు తెలుపుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ రాగి రాములు, వెల్దుర్తి మండల అధ్యక్షుడు పడిగే దాసు, ఉపాధ్యక్షుడులు కుస్తీ బాల కిషన్, నర్సింలు, జనరల్ సెక్రెటరీ గడ్డం నాగరాజ్, సీనియర్ నాయకులు కర్రె వెంకటేష్ ముదిరాజ్, అర్జున్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ బి ఆర్ ఎస్ నేతలు

**నంగునూరు( ప్రజా జ్యోతి )** గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో 6 లక్షల 47 వేల 479 రేషన్ కార్డులను మంజూరు చేసి ప్రజలకుఅందజేయడం జరిగిందని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు అనగోనిలింగం గౌడ్, సొసైటీ ఛైర్మన్ కోల రమేష్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ లు ఎడ్ల సోమిరెడ్డి, రావులసారయ్య, లు తెలిపారు. నిన్నటి రోజున ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి అర్థ రహితమైన నాలెడ్జ్ తో మాట్లాడడం సిగ్గు చేటని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. నిన్నటి రోజున ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడిన మాటలు పూర్తిగా అవాస్తవమని మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు 4 కిలోలు మాత్రమే బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకా దాన్ని ఆరు కిలోలు చేసి సీలింగ్ సైతం ఎత్తివేసామని గుర్తు చేశారు. జరిగిందని, గత రెండు నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ కు మల్లన్నసాగర్ ద్వారా తాగునీరు తీసుకెళ్తామని చెప్పారని మరి మల్లన్న సాగర్ లేనిది హైదరాబాదుకు తాగు మీరు ఎక్కడి నుంచి వస్తాయో సమాధానం చెప్పాలన్నారు. గంధ మల్ల రిజర్వాయర్ కు కూడా నీళ్లు తీసుకెళ్తా అని చెప్పారని మరి మల్లన్నసాగర్ లేనిదే గంధ మల్ల రిజర్వాయర్ కు నీళ్లు ఎక్కడి నుంచి



వస్తాయో కనీస లోక పరిజ్ఞానం లేదా అని ప్రశ్నించారు. కాలేశ్వరం ప్రాజెక్టు పై కనీస అవగాహన లేకుండా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి అబద్ధాలు మాట్లాడితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. మీరు చెప్పినట్టుగానే ఇందిరమ్మ రాజ్యం తెచ్చారని, గతంలో రైతులు అనుభవించిన పాత రోజులు మళ్లీ తెచ్చారన్నారు. కెసిఆర్ తెచ్చిన రైతు బంధు పథకం దేశంలోని 24 రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని, స్వయంగా ప్రధానమంత్రి మోడీ రైతుబంధును ఆదర్శంగా తీసుకొని కిసాన్ సమ్మాన్ నిధి తెచ్చారన్నారని చెప్పారు ఈ కార్యక్రమంలో అనగోని పరశురాములు గౌడ్ ఎండి అజిత్ రంగు రాజు గౌడ్ బెదురు తిరుపతి తప్పెట్ల పరశురాములు దాసరి రమేష్ రంగు చింటూ గౌడ్ ఇమ్రాన్ సుండు పరశురాములు పాల్గొన్నారు

# జేఏసీ ఇచ్చే ప్రతి పిలుపును ప్రజల పిలుపుగా భావించాలి

**- జేఏసీ చైర్మన్ డా. ఆర్. పరమేశ్వర్**

**- ఆగస్టు 12న విద్యాసంస్థల బంద్ కు జేఏసీ పిలుపు**

**చేర్యాల జూలై30(ప్రజాజ్యోతి):** జేఏసీ ఇచ్చే ప్రతీ పిలుపును ప్రజల పిలుపుగా భావించి రెవెన్యూ డివిజన్ సాధన కోసం జరిగే జేఏసీలో ప్రజలు భాగస్వాములు కావాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక, ఆకాంక్షను నెరవేర్చడం కోసం సాగే చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమంలో ప్రజలు భాగస్వాములై చేర్యాలకు పూర్వ వైభవాన్ని సాధించి రానున్న భవిష్యత్తు తరాలకు చేర్యాల ప్రాంతం యొక్క ఔన్నత్యం సామాజిక, రాజకీయ నేపథ్యం పరిపాలన యొక్క గొప్పతనాన్ని రేపటి తరాలకు కళ్లకు కట్టినట్లుగా చూపిస్తూ మనసారా ఆస్వాదించడానికి మాత్రమే ఆగస్టు12న విద్యాసంస్థల బంద్ కు పిలుపునిస్తున్నామని పేర్కొన్నారు. కావున నాలుగు మండలాల పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల బంద్ కు ఉపాధ్యాయులు, యజమాన్యాలు




సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిలుపును ప్రజల పిలుపుగా భావించి అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, పిల్లి చంద్రం, కత్తుల భాస్కర్ రెడ్డి, జంగిలి యాదగిరి, పోలోజు వెంకటాద్రి, పొన్నబోయిన మమత, కుడిక్యాల బాలమోహన్, వలబోజు నర్సింహా చారి, పెండ్యాల రాజు, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, కవ్వం నారాయణ రెడ్డి, గడిపే రవి, కర్రె నర్సిరెడ్డి, పీ. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం

**హుస్నాబాద్, జూలై 30 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పురపాలక సంఘ కార్యాలయంలో 100 రోజుల కార్యక్రమాల కార్యచరణలో భాగంగా గురువారం మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ కమిషనర్ మల్లికార్జున్ గారు హాజరుకావడం జరిగింది. మునిసిపల్ అధికారులకు, వార్డ్ ఆఫీసర్లకు, ఆఫీస్ ఔట్ మెప్మా రిసోర్స్ పర్సన్స్ కి, బిపి, షుగర్, గుండె కు సంబంధించిన ఈసీజీ, 2డి ఈకో టెస్టులు చేయడం జరిగింది..ఈ శిభిరంలో 380 మందికి ఆసుపత్రి వైద్యులు, జనరల్ సర్జన్ తహా వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ,




ఈసీజీ, 2డి ఈకో పరీక్షలు చేపట్టి రోగ నిర్ధారణ చేశారు. అనంతరం మున్సిపల్ ఉద్యోగులకి సిపిఆర్ ట్రైనింగ్ సెక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఆసుపత్రిలో 24 గంటలు సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో మేనేజర్ సంపత్ రావు, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, సంజీవ్, శ్రీకాంత్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి క్షేత్ర స్థాయి ఉద్యమాలు

**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు**



**చేర్యాల జూలై 30(ప్రజాజ్యోతి):** 42 శాతం బీసీ బిల్లుకు బిజెపి అడ్డుపడుతుందని, బీసీ ప్రధానమంత్రి అని ప్రగల్భాలు పలికే బిజెపి ఎందుకు పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టడం లేదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు.బుధవారం సిద్దిపేట జిల్లాలోని చేర్యాల రూరల్,టౌన్, మద్దూర్,కొముర‌వెల్లి,ధూల్మిట్ట మండలాల రాజకీయ శిక్షణ తరగతులకు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ శిక్షణా తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ విద్వేషాలు రెచ్చగొట్టి మతాలు, కులాల మధ్య సృష్టిస్తూ ప్రజల ఐక్యతను విడదీసి దేశ ఐక్యతను దెబ్బ తీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.బిసి బిల్లు విషయంలో బిజెపి బలహీన వర్గాలకు బద్ధ శత్రువుగా వ్యవహరిస్తుందని, బలహీన వర్గాల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పార్లమెంటులో బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో రైతాంగానికి యూరియా కొరత ఏర్పడిందని దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర విద్వేశపూరితమైన మాటలతో, సమస్యలు పరిష్కారం చేయకుండా, యూరియా కొరత తీర్చకుండా యూరియా సమస్యను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పెండింగ్ నిధులు తక్షణమే విడుదల చేయాలన్నారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవటంతో నానా ఇబ్బందులు పడుతుందన్నారని అన్నారు.జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సర్వేలు యాత్రలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ శిక్షణా తరగతుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ళబండి శశిధర్,జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, కొమురవెల్లి మండల కార్యదర్శి తాడురీ రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడిగ కృష్ణారెడ్డి, అత్తిలి శారద, దాసరి ప్రశాంత్, జాలిగాపు శిరీష, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మద్దూరు మండల పార్టీ కార్యదర్శి ఎండి షఫీ, దూల్మిట్ట మండల పార్టీ కార్యదర్శి పోతిరెడ్డి రాజు నాయకులు తేలు ఇస్తారీ, బక్కిలి బాలకిషన్,పోలోజు శ్రీహరి, ఇపకాయల శోభ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాధికారిని కలిసిన వెంకటేశ్వరపల్లి గ్రామస్తులు



**కోహెడ, జూలై 30 (ప్రజా జ్యోతి)** కోహెడ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక కొన్నత పాఠశాలలో సుమారు ముగ్గురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్న తరుణంలో, ఒకరు ఇప్పటికే డిప్యూటేషన్‌లో బదిలీ అయ్యారు. తాజాగా మరొక ఉపాధ్యాయుని కూడా మరో పాఠశాలకు డిప్యూట్ చేయడం వల్ల పాఠశాలలో కేవలం ఒకే ఉపాధ్యాయుడు మిగిలారు.ఈ నేపథ్యంలో, గ్రామస్తులు బుధవారం జిల్లా విద్యాధికారి కార్యాలయాన్ని సందర్శించి, వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కంది సతీష్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్మన్ అట్ల అనితా శ్రీనివాస్, తోట రాజ్ కుమార్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ దానవేని సంపత్, భీంరెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అకస్మిక తనిఖీ

చిన్నకోడూరు(ప్రజాజ్యోతి)జూలై 30 జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.హెచ్. ధనరాజ్ చిన్న కోడూరు ఇబ్రహీంనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ముందుగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల పని తీరును పరిశీలించారు సమయపాలన పాటిస్తూ ఓపి సర్వీసెస్ ఐపి సర్వీసెస్ ఇంప్రూవ్ చేసుకుని ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించాలని, గర్భిణీల సర్వీసులపైన ప్రత్యేకమైన శ్రద్ధ వహించి గర్భిణీ సేవలైన రెండవ చెకప్ ,మూడవ చెకప్, నాలుగో చెకప్ సమయానుకూలంగా నిర్వహించి, ఐరిస్క్ గర్భిణీలను నిర్ధారించుకొని ప్రత్యేక సేవలు అందించాలని వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా పిల్లలకు 100% ఇమ్యునైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్రంలోని వ్యాక్సిన్ల నిల్వను పరిశీలించి రికార్డులను మెయింటైన్ చేయాలని టెంపరేచర్ మెయింటినెన్స్ చేయాలని ఆదేశించారు. మందుల నిలువలను పరిశీలిస్తూ అన్ని రకాల మందులను ముఖ్యంగా కుక్క కాటు, పాము పాముకాటుకు సంబంధించిన వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచుకోవాలని, ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న పేషంట్ల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య క్షేమ సమాచారం తెలుసుకొని కొన్ని సూచనలు చేశారు. అదేవిధంగా వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల నివారణ మరియు



నియంత్రణ డ్రైడే పాటించాలని ,పరిసరాల పరిశుభ్రత పైన ప్రజలకు అవగాహన కలిగించాలని ఆదేశించారు. అసంక్రమిక వ్యాధుల కార్యక్రమంలో రక్త పోటు,మధుమేహము స్క్రీనింగ్ చేయాలని ఆదేశించారు రక్త రక్తపోటు మధుమేహం కి సంబంధించిన మందులను అందుబాటులో ఉంచుకొని వ్యాధిగ్రస్తులకు ఇన్ టైం లో సరఫరా చేయాలని, ఆలోపు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ విజయకృష్ణ డా.ఐశ్వర్య మరియు వైద్య సిబ్బంది, ఫార్మసీ ఆఫీసర్ ప్రభాకర్, నర్సింగ్ ఆఫీసర్ గాలమ్మ, పాపయ్య పాల్గొన్నారు.

# వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సు

**ఆగస్టు 3న వికలాంగుల మహాగర్జన**

**ముఖ్యఅతిథిగా పాల్గొననున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

**విజయవంతం చేయాలని ఎంఎస్ పి జాతీయ నేత జిల్లా ఇంచార్జ్ మంద కుమార్ మాదిగ పిలుపు**

**హుస్నాబాద్, జూలై 30 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్ లో ఆగస్టు 3న నిర్వహించనున్న వికలాంగుల మహాగర్జన సభను విజయవంతం చేయాలని ఎంఎస్ పి జాతీయ నేత జిల్లా ఇంచార్జ్ మంద కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల జాతీయ నేత సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ వెంటనే అమలు చేస్తూ వికలాంగులకు 4000 పెన్షన్ నుండి 6000 పెంచాలని, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలకు, నేత, గీత, బీడీ కార్మికులకు అన్ని రకాల చేయూత పెన్షన్ దారులు అందరికీ హుస్నాబాద్ లో వికలాంగుల మహాగర్జనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెన్షన్లు పెంచుతామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీ ఇచ్చి 19 నెలలు గడిచిన ఇప్పటివరకు పెంచకుండా మోసం చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు ఏప్రిల్ లో హామీ ఇచ్చి జూన్ లో అధికారం కొచ్చి ఏప్రిల్ నుండి పెంచిన పెన్షన్లు పూర్తిస్థాయిలో ఇవ్వడం జరిగిందన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే వృద్ధులకు చేయూత పెన్షన్ వాళ్లకు 2 వేల పెన్షన్ 4000 పెంచాలని వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 ఆగస్టు మొదటి వారం నుండి పెన్షన్ పెంచాలని లేనిపక్షంలో ఆగస్టు 13వ తేదీన ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తాం తద్వారా జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే బాధ్యత అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకుడు కాయిత నవీన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పెండెం సమ్మయ్య, ఎంపి ఎస్ జిల్లా అధ్యక్షుడు పెరిక పరశురామ్ మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సామ్రాట్ ప్రకాష్ మాదిగ, స్టేట్ కల్చరల్ కోఆర్డినేటర్ ముక్కెర సంపత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మాట్ల వెంకటస్వామి, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు కొలుగూరి అశోక్ మాదిగ, అక్కన్నపేట మండల అధ్యక్షుడు జర్పీ రవి మాదిగ, సీనియర్ నాయకులు బోయిని రాజశేఖర్ మాదిగ, పొన్నాల వినోద్ కుమార్ మాదిగ, వేల్పుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## టీసీఎస్ లేఆఫ్స్ వేళ.. ఇన్ఫోసిస్‌లో 20 వేల ఉద్యోగాలంటూ కీలక ప్రకటన

**హైదరాబాద్ :** భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించి ఉద్యోగులకు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది కల్లా తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం అంటే దాదాపు 12,200 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. టీసీఎస్‌లో ఉద్యోగుల తొలగింపు వేళ దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది సుమారు 20 వేల మంది కాలేజ్ గ్రాడ్యుయేట్లను నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. ఓ జాతీయ మీడియాతో ఇన్ఫీ సీఈఓ సలీల్ పరేఖ్ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇక ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 17 వేల మందికిపైగా ఉద్యోగులను నియమించుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై కంపెనీ ఎక్కువగా దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే భారీగా హైరింగ్‌కు సిద్ధమవుతున్నామని సీఈఓ తెలిపారు.'ఈ ఏడాది మొదటి త్రైమాసికంలోనే 17 వేల మందికి పైగా నియమించుకున్నాం. మొత్తం 2025 సంవత్సరానికి 20 వేల మంది కాలేజ్ గ్రాడ్యుయేట్లను నియమించుకోవాలని భావిస్తున్నాం. కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ మార్పులు, తదితర రంగాల్లో ఇన్ఫోసిస్ ఇప్పటికే పెట్టుబడులు పెట్టింది. ఇప్పటివరకు సంస్థ దాదాపు 2.75 లక్షల మంది ఉద్యోగులకు వివిధ స్థాయిల్లో డిజిటల్, ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చింది' అని సీఈఓ వెల్లడించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన సీపీఐ నాయకులు



**చేర్యాల జూలై30(ప్రజాజ్యోతి):** ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు అందె అశోక్ బుధవారం నాయకులతో కలిసి పరామర్శించారు. మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు చేరాల బాలయ్య (83) అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యం అందజేశారు. చేర్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బొడ్డు గౌరీ శంకర్ కుమారుడు భరత్ (20) రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి సంతాపం తెలిపి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చేర్యాల పట్టణానికి చెందిన గీత కార్మిక సంఘం జిల్లా నాయకుడు కూరెళ్ల యాదగిరి గౌడ్ కుమారుడు తిరుపతి గౌడ్ (53) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సిపిఐ పట్టణ మాజీ కార్యదర్శి ముస్త్యాల శంకరయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కమిటీ సభ్యులు గూడెపు సుదర్శన్, మనేపల్లి కిష్టయ్య, కర్రె నర్సిరెడ్డి, చేర్యాల స్వామిదాసు, హరీష్, రాములు, తదితరులు ఉన్నారు.

## మహిళా సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులు ప్రదర్శన



**హుస్నాబాద్, జూలై 30 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు 100 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు తయారు చేసినటువంటి ఉత్పత్తులు, చేస్తున్నటువంటి వృత్తులు, వ్యాపారాలు ఈ ఫెస్టివెల్ నందు ప్రదర్శించడం జరిగింది. అలాగే అమ్మకాలు కూడా చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి, బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి తదితర లోన్ల ద్వారా స్వయం ఉపాధి పెంపుదలపై రుణాన్ని మంజూరు చేస్తూ ఆర్థికంగా ఎదగడం చేయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం మొత్తం మన హుస్నాబాద్ పట్టణంలోని సంఘాలు 503 కాగా ఇందులో 23 సంఘాలకు 2 కోట్ల రూపాయల రుణాన్ని ఇప్పించడం జరిగిందన్నారు. ఫెస్టివల్ లో తినుబండారాలు, పిండివంటలు, మొక్క పిండితో తయారు చేసినటువంటి స్వీట్, కప్స్, ప్లేట్స్, కూరగాయలు గాజులు బట్టలు ప్రెస్ మెటీరియల్స్ ఐటమ్స్ తదితర ఉత్పత్తులతో ఫెస్టివల్ ని ఆనందదాయకంగా చేసుకోవడం జరిగిందని ప్రతి మహిళలు ఇలాగే అన్ని రంగాల్లో ముందుండి ఆర్థిక అభివృద్ధి పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎంసి సంతోషిమాత, మేనేజర్ సంపత్, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, ఓబిలు, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.